# ఎన్డీపీఎస్ అక్రమ రవాణాను అరికట్టడమే లక్ష్యంగా క్రైమ్ టీంకు శిక్షణ

**వికారాబాద్, రాజముద్ర న్యూస్ :**

వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆదేశాల మేరకు జిల్లా అదనపు ఎస్పీ రాజేష్ మీనా ఆధ్వర్యంలో జిల్లా క్రైమ్ టీం అధికారులకు ఎన్ డి పి ఎస్ కేసులపై ప్రత్యేక అవగాహనా శిక్షణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ డి పి ఎస్ కేసుల దర్యాప్తు విధానం, మాదకద్రవ్యాల అక్రమ రవాణా మార్గాల గుర్తింపు, నిందితులపై నిఘా, సాంకేతిక ఆధారాల వినియోగం, మాదకద్రవ్యాల స్వాధీనం, చట్టపరమైన నిబంధనలపై అధికారులకు అవగాహన కల్పించారు. జిల్లాలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా, సరఫరా వినియోగాన్ని అరికట్టడమే ప్రధాన లక్ష్యంగా పకడ్బందీగా పనిచేయాలని, అక్రమ రవాణాకు పాల్పడే వ్యక్తులు, నెట్‌వర్క్‌లను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని అదనపు ఎస్పీ సూచించారు. డ్రగ్ ఫ్రీ – క్రైమ్ ఫ్రీ వికారాబాద్ లక్ష్యంతో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. డీటీసీ డీఎస్పీ శ్రీనివాస్, సీసీఎస్ ఇన్స్పెక్టర్ బల్వంత్ రాయ్, జిల్లా క్రైమ్ టీం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# భవన నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్

**వికారాబాద్, రాజముద్ర న్యూస్ :**

కొడంగల్ నియోజకవర్గం హకీంపేట్ నందు చేపడుతున్న వివిధ భవన నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలనీ వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం దుద్యాల మండలం హకీంపేట్ లో చేపడుతున్న ఎడ్యుకేషన్ హబ్ లో ప్రతి ఒక సైట్ ను అధికారులతో కలిసి పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతి, నాణ్యత ప్రమాణాలు, మౌలిక వసతుల కల్పనపై సంబంధిత అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డిగ్రీ కళాశాల, ఇంజనీరింగ్, మెడికల్, నర్సింగ్,



కళాశాల లు, ఫిజియోతెరఫీ, వెటర్నరీ కళాశాల, యుంగ్ ఇండియా ఇంటి గ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులు వేగవంతంగా జరగా లని, నిర్మాణ పనులన్ని నాణ్యతో ఉండాలని, అదనంగా లేబర్ ను నియమించి పనులు వేగంగా జరిగేలా చూడాలని, ప్రతివారం నిర్ధారించిన లక్ష్యం మేరకు పనుల పురోగతి ఉండాలన్నారు. ప్రతి సైట్ ను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి పనులు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. విద్యార్థులకు ఆధునిక విద్యా సదుపాయాలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ ప్రాజెక్టును చేపట్టిందని తెలిపారు. నాణ్యతలో ఎలాంటి రాజీ లేకుండా వేగవంతంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లు, అధికారులను ఆదేశించారు. అనంతరం దుద్యాల మండలం ఇంటిగ్రెటెడ్ మండల కార్యాలయాల సముదాయ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్,ట్రైనీ కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుట్టుర్, కోడంగల్ కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, ఇ డబ్ల్యు ఐ డి సి విజయ భాస్కర్, ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు ఉన్నారు.

# జి ఓ 97 శక్తి పథకం రద్దు చేయాలి

**- పాలిటెక్నిక్ విద్యార్థుల నిరసనకు అనుమతి నిరాకరణపై మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ ఆగ్రహం**




**వికారాబాద్, రాజముద్ర న్యూస్ :**

పాలిటెక్నిక్ విద్యార్థుల జి .ఓ . 97 రద్దు డిమాండ్‌పై చేపట్టిన నిరసన కార్యక్రమానికి అనుమతి ఇవ్వకపోవడాన్ని వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ తీవ్రంగా ఖండించారు. విద్యార్థులు తమ న్యాయమైన డిమాండ్లను ప్రజాస్వామ్య పద్ధతిలో తెలియజేసేందుకు నిరసన చేపడితే, స్పీకర్ పర్యటన ఉందనే కారణంతో అనుమతి నిరాకరించడం ఎందుకని ఆయన ప్రశ్నించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నిరసనకు ఆనంద్ సంఘీభావం తెలిపారు. ప్రజాస్వామ్యంలో విద్యార్థుల గొంతును వినాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. కార్యక్రమాలకు అనుమతులు నిరాకరించడం ద్వారా సమస్య పరిష్కారం కాదని, విద్యార్థుల డిమాండ్లను ప్రభుత్వం, అధికారులు సీరియస్‌గా తీసుకోవాలని కోరారు. జి .ఓ . 97ను వెంటనే రద్దు చేసి విద్యార్థుల సమస్యకు పరిష్కారం చూపాలని మెతుకు ఆనంద్ డిమాండ్ చేశారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి ఘనంగా నిర్వహణ



**కామారెడ్డి, రాజముద్ర న్యూస్:**

బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి కార్యక్రమాన్ని బుధవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్. వై. గిరి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన గొప్ప యోధుడని అన్నారు. సామాజిక అసమానతలను ఎదుర్కొంటూ ప్రజల కోసం ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందని పేర్కొన్నారు. పాపన్న గౌడ్ ధైర్యసాహసాలు, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేయడం, సమానత్వం, సామాజిక న్యాయం వంటి విలువలను ముందుకు తీసుకెళ్లడం ద్వారా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగించాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి నర్సయ్య, గౌడ సంఘాల ప్రతినిధులు, బహుజన సంఘాల నాయకులు, జిల్లా అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు, మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌కు ఘనంగా నివాళులర్పించారు.



# పలు కుటుంబాలకు మాజీ ఎంపీ నామ పరామర్శ

**ఖమ్మం, రాజముద్ర న్యూస్**

ఖమ్మం నగరంలో ఇటీవల మృతి చెందిన పలువురు కుటుంబాలను బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పరామర్శించి, వారి కుటుంబ సభ్యు లకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ముందుగా ముస్తఫానగర్‌కు చెందిన బొమ్మ విద్యా సంస్థల వైస్ చైర్మన్ సత్యప్రసాద్ ఇటీవల మృతి చెందిన నేపథ్యంలో ఆయన తండ్రి, బొమ్మ విద్యా సంస్థల చైర్మన్ రాజేశ్వరరావుతో పాటు కుటుంబ సభ్యులను మాజీ ఎంపీ నామ పరామర్శించారు. అక్కడ ఏర్పాటు చేసిన సత్యప్రసాద్ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. అనంతరం గట్టయ్య సెంటర్‌లో ఇటీవల నిర్మల్ హృదయ్ స్కూల్ ఫౌండర్, కరస్పాండెంట్ సాంబశివరెడ్డి మృతి చెందిన నేపథ్యంలో ఆయన స్వగృహానికి వెళ్లారు. అక్కడ ఆయన కుమారులు సుధాకర్‌రెడ్డి, రవి భరత్‌రెడ్డితో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. సాంబశివరెడ్డి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. తర్వాత బ్యాంక్ కాలనీ వాస్తవ్యులు అట్లూరి చంద్రశేఖర్‌రావు భార్య సులోచన ఇటీవల మృతి చెందిన నేపథ్యంలో వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సులోచన చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. మృతుల కుటుంబ సభ్యులను నామ పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మాజీ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళి, ఖమ్మం కార్పొరేషన్ బీఆర్ఎస్ మాజీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ షేక్ మక్బుల్, మాజీ కార్పొరేటర్ బుడిగం శ్రీనివాస్, నాయకులు కనకమేడల సత్యనారాయణ, మోరంపూడి ప్రసాద్ రావు, మరికంటి రేణుబాబు, అమరగాని వెంకన్న, మన్నేపల్లి వెంకటేశ్వరరావు, బండారు శ్రీను, పరమేశ్వరరావు, తన్నీరు రవి, వాకదాని కోటేశ్వరరావు, రేగళ్ల కృష్ణ ప్రసాద్, షారుఖ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కాలభైరవ స్వామి కి ఘనంగా సింధూర పూజలు

**రామారెడ్డి, రాజముద్ర న్యూస్**

రామారెడ్డి మండలం ఈసన పల్లి (రామారెడ్డి) గ్రామలలో వెలిసిన శ్రీ కాలభైరవ స్వామికి బుధవారం రోజన, ఘనంగా సింధూర పూజలు నిర్వహించారు , ధూప దీప నైవేద్యాలతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు పూజారులు అభిషేకాలు,నిర్వహించారు, అనంతరం అన్నదాన కార్యక్రమం చేశారు, ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ప్రభు రామచంద్రం, ఆలయ చైర్మన్ చింతల శంకర్, డైరెక్టర్లు, అసిస్టెంట్ ఈవో లక్ష్మణ్, పంతులు శ్రీనివాస్ శర్మ, వంశీ శర్మ , నాగరాజు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు



# పైనంపల్లిలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి

- ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి..
- బిజెపి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్



**ఖమ్మం రాజముద్ర న్యూస్:**

నేలకొండపల్లి మండలం పైనంపల్లి గ్రామంలో బిజెపి ఓబిసి మోర్చా ఆధ్వర్యంలో సోమవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.మండల మోర్చా అధ్యక్షుడు పిట్టల సూరిబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పాగర్తి సుధాకర్ ముఖ్య అతిథిగా హాజరై పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ"సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చూపిన ధైర్యసాహసాలు, ప్రజల కోసం చేసిన పోరాటాలు, త్యాగాలు ఈ తరానికి ఆదర్శం. ఆయన ఆశయాలను, స్వాభిమాన స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలి" అని పిలుపునిచ్చారు. పాపన్న గౌడ్ చూపిన బడుగు బలహీన వర్గాల పట్ల చైతన్యాన్ని నేటి సమాజంలో ఆచరించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు సూరేపల్లి జ్ఞానరత్నం, పురాణం దివాకర్, జెల్లా సురేష్, కొండా హర్షవర్ధన్, రావెళ్ళ మురళి, ముదు రమేష్, ఏపూరి సత్యనారాయణ తో పాటు కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మండిపడ్డ సర్పంచ్‌లు..




- బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో ఎంపీడీవో ఆఫీస్ ముందు భారీ ధర్నా
- 3 రోజుల్లో పెండింగ్ బిల్లులు చెల్లిస్తామని అధికారుల హామీ



**ఖమ్మం రాజముద్ర న్యూస్ :**

గ్రామపంచాయతీల అభివృద్ధి పనులకు సంబంధించిన నిధులను మంజూరు చేయకుండా అధికారులు వేధిస్తున్నారని ఆరోపిస్తూ సోమవారం నేలకొండపల్లిలో బిఆర్ఎస్ మండల నాయకత్వంలో సర్పంచ్‌లు భారీ ధర్నా నిర్వహించారు. కోనాయిగూడెం సర్పంచ్ కోటి సైదారెడ్డి ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ నాయకులు, మండలంలోని పలువురు సర్పంచ్‌లు నేలకొండపల్లి ఎంపీడీవో కార్యాలయం ముందు బైఠాయించి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా సైదారెడ్డి మాట్లాడుతూ "గ్రామాల్లో పూర్తి చేసిన అభివృద్ధి పనుల బిల్లులను ఎంపీడీవో, ఎంపీవో లు కావాలనే నిలిపివేస్తున్నారని. ఇది సర్పంచుల హక్కులకు భంగం. అధికారుల అలసత్వం వల్ల గ్రామాల్లో పనులు ఆగిపోతున్నాయి" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.నిబంధనల ప్రకారం రావాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, న్యాయం జరిగే వరకు వెనక్కి తగ్గేది లేదని ఆయన స్పష్టం చేశారు.అధికారుల హామీతో ధర్నా విరమణ.. ధర్నా సమాచారం అందుకున్న ఎం పి ఓ ఎం. శ్రీనివాసరావు, నేలకొండపల్లి ఎస్సై శ్రీనివాస్ రెడ్డి ఘటనాస్థలికి చేరుకుని నాయకులతో చర్చించారు. ఉన్నతాధికారులతో మాట్లాడి 3 రోజుల్లో పెండింగ్ బిల్లులను చెల్లిస్తామని హామీ ఇవ్వడంతో నిరసనకారులు ధర్నాను విరమించారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల నాయకులు, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల కమిటీ రద్దు చేయాలి

- వార్డు సభ్యులకే ఇళ్ల ఎంపిక బాధ్యత ఇవ్వాలి
- టి డబ్లు యు ఎం ఎఫ్ డిమాండ్

**ఖమ్మం, రాజముద్ర న్యూస్ :**

పేదలకు న్యాయం జరగాలంటే ఇందిరమ్మ ఇళ్ల కమిటీని రద్దు చేయాలని తెలంగాణ వార్డు మెంబర్స్ ఫోరం టి డబ్లు యు ఎం ఎఫ్ డిమాండ్ చేసింది. సోమవారం కూసుమంచి మండల కేంద్రంలో టీ డబ్ల్యూ యు ఎం ఎఫ్ మండల ఇన్చార్జి కర్ల రామారావు అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సందర్భంగా టి డబ్ల్యూ ఎం ఎఫ్ జిల్లా ఇన్చార్జి గుండా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ,,"గతంలో స్థానిక ఎన్నికలు జరగకపోవడంతో ప్రభుత్వం GO నెం.33 ద్వారా ఇందిరమ్మ ఇళ్ల కమిటీని ఏర్పాటు చేసింది. ఆ కమిటీలో మెజార్టీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఉండటం వల్ల అర్హులైన పేదలకు న్యాయం జరగలేదు" అని ఆరోపించారు.ఇప్పుడు ప్రతి గ్రామంలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన వార్డు సభ్యులు ఉన్నారని, కాబట్టి GO నెం.33 ను రద్దు చేసి ఇళ్ల ఎంపిక బాధ్యతను వార్డు సభ్యులకు అప్పగించాలని కోరారు."వార్డు సభ్యులకే తమ వార్డులోని పేదల గురించి పూర్తి అవగాహన ఉంటుంది. జి ఓ 33 ద్వారా ఎంపిక జరిగితే అర్హులకు అన్యాయం జరిగే అవకాశం ఉంది. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో ఎన్నికైన వార్డు సభ్యులను కమిటీలో సభ్యులుగా చేర్చాలి. లేనిపక్షంలో కమిటీ రద్దు అయ్యేంత వరకు పోరాడుతాం"అని హెచ్చరించారు. ఈ సమావేశంలోవార్డు సభ్యులు చెరుకుపల్లి వీరయ్య, ఐతగాని నవీన్, అర్వపల్లి ఉపేందర్ గౌడ్, మంద నవ్య చంద్రశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



